## అత్యాచారయత్నం కేసులో అలహాబాద్

# హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే

- బాధితురాలి తరపున వాదించనున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్
- ఎయిడ్ ఎన్జీవో డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు

**పెన్‌పహాడ్ మండలం మార్చి 31(నవభూమి)** 11 ఏళ్ల బాలిక వక్షోజాలను పట్టుకోవడం ఆమె పైజామా దారాన్ని విరగొట్టడం మరియు ఆమెను కల్వర్టు కిందకు లాగడం అత్యాచార ప్రయత్నం కాదని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన వివాదాస్పద తీర్పుపై గౌరవ భారత సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది.ఈ నిర్ణయం పిల్లల హక్కుల పరిరక్షణకు ఒక ముఖ్యమైన అడుగుగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు అభివర్ణించారు.అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆలయన్స్ దాఖలు చేసిన ప్రత్యేక లీవ్ పిటిషన్ను సుప్రీంకోర్టు అంగీకరించింది మరియు బాధితురాలికి ప్రాతినిధ్యం వహించడానికి అనుమతి ఇచ్చింది అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ పిల్లల రక్షణ మరియు హక్కుల కోసం 416 జిల్లాల్లో 250 కి పైగా ఎన్జీవోల నెట్వర్క్ తో కలిసి పోరాడుతోంది.యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం మరియు సూర్యాపేట జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తుందని దేశంలో ఒక్క ఆడబిడ్డ కూడా అన్యాయానికి గురి కాకూడదని అలాంటి వారికి ఈ అలయన్స్ అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు .పిల్లల హక్కుల పట్ల సర్వోన్నత న్యాయస్థానం ఎంత సున్నితంగా వ్యవహరిస్తుందో ఈ కేసు విషయంలో జోక్యం చేసుకోవడం ద్వారా మనకు అర్థమవుతుందని అలయన్స్ పిల్లల కోసం న్యాయపరమైన హక్కుల కోసం పోరాడుతుందనిబాల్యవివాహాలు మరియు బాలలపై లైంగిక వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ వంటి నేరాలను నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.అలహాబాద్ హైకోర్టు నిర్ణయం పై స్టే విధిస్తూ సుప్రీంకోర్టు వారు ఈ తీర్పు షాకింగ్ మరియు అసమర్థమైనది అని తీవ్రంగా వ్యాఖ్యానించిందని తెలిపారు.ఈ కేసులో ముఖ్య విషయాలను ఆయన తెలియజేస్తూ ఈ తీర్పులో చేసిన కొన్ని పరిశీలనలు ముఖ్యంగా 21 24 మరియు 26 పేరాలలో తీర్పు పూర్తిగా సున్నితత్వం లేకపోవడాన్ని గుర్తించారని దాదాపు నాలుగు నెలల చర్చల తర్వాత ఇచ్చిన ఈ తీర్పు చట్ట విరుద్ధంగా అమానవీయంగా ఉందని ధర్మాసనం పేర్కొందని తెలిపారు మూడున్నర సంవత్సరాలకు పైగా ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయబడలేదని మరియు అధికారిక దర్యాప్తు ప్రారంభించకుండా మూడు సంవత్సరాలకు పైగా కాలయాపన జరిగిందని తెలిపారు . పేద మరియు దుర్బలమైన బాల బాధితురాలికి ఈ సుదీర్ఘ నిష్క్రియాత్మకమైన , తీవ్రమైన అన్యాయం జరిగిందని గౌరవ న్యాయస్థానం గుర్తించిందని తెలిపారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ ఈ నేరాన్ని అత్యాచార ప్రయత్నంగా పరిగణించి నిందితులకు ఫోక్సో చట్టంలోని సెక్షన్ 376 తో కలిపి సెక్షన్ 18 కింద విచారణ కొరకు కోర్టు సమన్లు జారీ చేసింది అయితే బాలిక రొమ్ములను పట్టుకొని బలవంతంగా కల్వర్టు కిందకు లాగడం దారిన వెళ్లేవారు వచ్చినప్పుడు పారిపోవడం సెక్షన్ 376/51 ఐపిసి కింద అత్యాచారం చేయడానికి ప్రయత్నించడం లేదా ఫోక్సో చట్టంలోని సెక్షన్ 376 ఐపిసి కింద అత్యాచారం సెక్షన్ 18 తో కలిపి నేరంగా నిర్ధారించడం సరిపోదని అలహాబాద్ హైకోర్టు అభిప్రాయపడింది తత్ఫలితంగా ఈ అభియోగాన్ని పోకుసో చట్టంలోని సెక్షన్ 351 (బి)ఐ పి సి సెక్షన్ 9/10 తో కలిపి సవరించారు గౌరవనీయులైన సుప్రీంకోర్టు భారతీయ యూనియన్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం మరియు కేసులో పాల్గొన్న అన్ని పార్టీలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ బాధితురాలి గౌరవం మరియు హక్కులు కాపాడబడతాయని సుప్రీంకోర్టుపై తమకు న్యాయం ఉందని చట్టపరమైన చర్యలకు ఇప్పుడు నాయకత్వం వహిస్తుందని పి ఎస్ ఎస్ హరి ప్రసాద్ రావు తెలిపారు.బాలల సమస్యలను గుర్తిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డయల్ 100 లేదా 18001027222 కి ఫోన్ చేసి తెలిపి బాలల హక్కుల రక్షణలో ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు

## సీఎంగా మళ్లీ కేసీఆరే రావాలంటూ ఏప్రిల్ 4 నుంచి

# పాదయాత్ర




నవభూమి
జిల్లా అనుబంధం
01 ఏప్రిల్ ,2025మంగళవారం | పేజీలు:9
www.epaper.navabhoomi.in


## ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర వివాహితపై

# గ్యాంగ్ రేప్ కలకలం

- బాధితురాలు వద్ద పుస్తెలతాడు చెవి రింగులు చోరీ చేసిన యువకులు
- జరిగిన ఘటనలో ఎవరెవరున్నారు విచారణ చేస్తున్నాం జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్



**కల్వకుర్తి,మార్చ్ 31,నవభూమి:**-ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామం లోని అంజనేయ స్వామిదేవాలయం దగ్గర వివాహితపై 8 మంది గ్యాంగ్ రేప్ కలకలం లేపింది. ఈ విషయంపై నాగర్ కర్నూల్ గైడ్ వైభవ్ రంగనాథ్ మాట్లాడుతూ,,నాగర్ కర్నూల్ జిల్లాలోని ఉరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉరుకొండ పేట దేవాలయం దగ్గర గ్యాంగ్ రేప్ జరిగిందని కేసు నమోదు అయిందని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్ సీఐ నాగార్జున తో అటుగా సోమవారం ఊరుకొండ పేట దేవాలయం విజిట్ చేయడానికి అదనపు ఎస్పీ సిహెచ్ రాజేశ్వర్ తో కలసి రావడం జరిగింది. సదరు మహిళ ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ చేపట్టామని,ఏడుగురు నుంచి 8 మంది వరకు ఉరుకొండ పేట దేవాలయం దగ్గరకు వచ్చి వివాహితపై దాడి చేసి గ్యాంగ్ రేప్ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఆమె దగ్గర ఉన్న జువెలరీ ఐటమ్,పుస్తెలతాడు చెవి కమ్మలు. దొంగతనం చేశారని కంప్లైంట్ చేయడం జరిగిందని పూర్తి విచారణ చేపట్టామని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. ఇప్పటివరకు అనుమానం ప్రకారం ఏడు మంది వరకు ఉన్నారని,విచారణ ముమ్మరం చేసి ఇంకా ఎవరెవరు ఉన్నారో తెలియజేస్తామని ఎస్పీ తెలిపారు. మహిళపై గ్యాంగ్ రేప్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని గ్యాంగ్ రేప్ చేసిన వ్యక్తులు గతంలో ఈ విధంగా ఇంకా ఈలాంటి క్రైమ్ లు ఇంకా ఏమైనా చేశారో విచారిస్తామని నాగర్ కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాల్ మీడియా మిత్రులకు తెలియజేశారు.



# పోచంపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు

## ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు





**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 31** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం ముస్లింల అత్యంత పవిత్రమైన పండగ రంజాన్ ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఈద్గా వద్ద మసీద్ ఇమామ్ అబ్దుల్ సమద్ ముఫ్తీ ఈద్–ఉల్–ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకొని సామూహిక ప్రార్ధన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం అలీ, ఉపాధ్యక్షులు మహ్మద్ షరీఫ్, మహమ్మద్ అరీ ఫుల్లా, సయ్యద్ సాదిక్, సయ్యద్ అజ్జు, మహమ్మద్ జహంగీర్, సయ్యద్ అజాజ్, నదీమ్ అన్వర్, జమీల్, అక్బర్, షేక్ జహంగీర్, రహీం, తదితరులు ఉన్నారు.

# పూలే - అంబేద్కర్ 5వ జాతర కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**పెన్‌పహాడ్ మండలం మార్చి 31(నవభూమి)** ఏప్రిల్ 27న మహబూబ్ నగర్ పట్టణం లోని ఎం,బి,సి మైదానంలో నిర్వహించనున్న పూలే – అంబేద్కర్ 5వజాతర కర పత్రాలు ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డిగారు ఆవిష్కరించారు. మహబూబ్ నగర్ పట్టణం లోని అంబేద్కర్ కళాభవన్‌లో పూలే – అంబేద్కర్ జాతర కర పత్రాలు ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పూలే– అంబేద్కర్ జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే – అంబేద్కర్ 5వజాతర ను విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. జాతర కార్యక్రమానికి ప్రాముఖ్య సినీ రచయిత నిర్మాత హీరో సామాజిక ఉద్యమ నేత ఆర్ నారాయణ మూర్తి గారు, ప్రొఫెసర్ కాసిం ఏపూరి సోమన్న, గిద్దె రాంనర్సయ్య మరి ఎందరో ఈ కార్యక్రమంలో పాలుపంచుకోబోతున్నారు ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బోయపల్లి నర్సింహులు, వేంకట స్వామి, సామెల్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరసనోళ్ళ బాలరాజు,గువ్వ లక్ష్మణ్, యాదగిరి నాయక్, జంగయ్య, మాసయ్య, ఆది విష్ణు, విద్యావతి, బాబమ్మ, కృష్ణమ్మ, గంగమ్మ, నర్సింహులు, మ్యాతరి మధు, ఎం జె వినోద్, ఎన్ ఆంజనేయులు, కేశవులు రాజు తదితరులు పాల్గొన్నారు

# ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేత సిద్ధార్థ

**మిర్యాలగూడ నవభూమి మార్చి 31:–** ఈదుల్ ఫిత్ర్ (రంజాన్) వేడుకల్లో భాగంగా సోమవారం మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డలోని ఈద్గా, మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామ శివారులోనీ ఈద్గాలో ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలకు బిఆర్ఎస్ నాయకులు, ఎన్బిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్లమోతు సిద్ధార్థ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మగ్దూం, మాజీ కౌన్సిలర్ ఎండి.ఇలియాస్, ఎండి. ఫయాజ్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్, పి.లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

**ఆలేరు, గుండాల, మార్చి 28 (ఆంధ్రజ్యోతి):** భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రపన్నుతోందని ప్రభు త్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శు క్రవారం ఆలేరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జైబాపు, జైభీమ్, జై సంవిధాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆలేరులోని మైనార్టీ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, కాంగ్రెస్ నియోజకవర్గ ఇనచార్జి సంధ్యారెడ్డి, నాయకులు వెంకటేశ్వర రాజు, ఎజాజ్, నాయకులు గంధమల్ల అశోక్, నరేందర్ రెడ్డి, శమంతారెడ్డి, చింతలఫణి సునీతారెడ్డి, ఎగ్గిడి యాదగిరి, విజయ్‌కుమార్, వెంకటస్వామి, ఎం.శ్రీకాంత, శ్రీనివాసరెడ్డి, సతీష్, కాసుల భాస్కర్, అనిత పాల్గొన్నారు. బడుగు బలహీన పేద వర్గాలకు భారత రాజ్యాంగం ఎన్నో హక్కులను కల్పించిందని, పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని అణగదొక్కాలని చూస్తోందని



ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు జై బాపు, జై బీమ్, జై సంవిధాన కార్యక్రమంలో భాగంగా గుండాల మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నవాబుపేట రిజర్వాయర్ కింద ఉన్న దేవాదుల కాల్వ పనులు గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పూర్తి కాలేదని త్వరలో దేవాదుల కాల్వ పనులు పూర్తి చేసి రానున్న రోజుల్లో మండలానికి సాగు నీరు అందించి సస్యశ్యామలం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇనచార్జి సంధ్యారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరిగౌడ్, పార్టీ మండల అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి, మాజీ ఎంపీపీలు ద్యాప కృష్ణారెడ్డి, వేణు, పీఏసీఎస్ చైర్మన భిక్షం పాల్గొన్నారు.

## సీఎంగా మళ్లీ కేసీఆరే రావాలంటూ

# ఏప్రిల్ 4 నుంచి పాదయాత్ర

**యాదగిరిగుట్ట, (నవభూమి) :** రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలన గాడితప్పి రైతులు, మహిళలు, యువతీయువకులు హరిగోస పడుతున్నారని, మళ్లీ కేసీఆర్ సర్కార్ వస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. "సీఎంగా కేసీఆరే రావాలి" అంటూ ఏప్రిల్ 4వ తేదీన పట్టణ యువజన నాయకులు ముక్కర్ల సతీశ్, ఆవుల సాయియాదవ్ ఆధ్వర్యంలో గుట్ట నుంచి ఎర్రవెల్లి కేసీఆర్ స్వగృహానికి సుమారు వెయ్యి మంది రైతులు, యువకులు పాదయాత్రగా వెళ్లనున్నట్లు తెలిపారు. సోమవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 4న స్వామి దర్శనం అనంతరం వైకుంఠ ద్వారం వద్ద పాదయాత్రను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు చెప్పారు. పాదయాత్రలో ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొననున్నట్లు వెల్లడించారు. కేసీఆర్‌ను కలిసి నియోజకవర్గంలోని కరువు, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వివరించనున్నట్లు చెప్పారు. రూ.2 వేల కోట్లతో యాదగిరిగుట్టను ప్రపంచమే గర్వపడే విధంగా కేసీఆర్ పునర్నిర్మించినట్లు తెలిపారు.పునర్నిర్మాణంలో భాగంగా స్వామివారి దివ్య విమాన గోపురాన్ని 120 కేజీల బంగారంతో స్వర్ణమయం చేయాలని సంకల్పించారన్నారు. సీఎంగా కేసీఆర్‌తో పాటు ఇతర మంత్రులు, దాతలు అందజేసిన విరాశాలు సమారుగా వంద కిలోల బంగారం సమకూరిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, ఈఓ భాస్కర్‌రావు కలిసి కేవలం 10 కిలోల బంగారమే వచ్చిందని మిగతా 50 కిలోల బంగారాన్ని స్వామివారి ఖాజానా నుంచి నిధులను సేకరించి కొనుగోలు చేసి 80 కిలోల బంగారంతో విమాన గోపురాన్ని బంగారు తాపడం చేశారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు విరాళాలకు సంబంధించిన వివరాలు చెప్పలేదన్నారు. ఈఓ భాస్కర్ రావు ఒక్కడే వెళ్లి బంగారాన్ని కొనుగోలు చేశారని చెప్పడం అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనిపై వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక యాదగిరిగుట్ట ఆలయం అధ్వానంగా మారిందన్నారు. భక్తులకు పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ కలిసి పీఆర్ వ్యవస్థను ఏర్పాటు చేసి భక్తులను దోచుకుంటున్నారని ఆరోపించారు. కొండపైన పెండింగ్‌లో ఉన్న 5 శాతం పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయన్నారు. బడ్జెట్‌లో దేవస్థానానికి ఒక్క రూపాయి కేటాయించకుండా స్వామివారి ఆదాయాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. ప్రజలంతా మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నట్లు, ఇదే అంశాన్ని కేసీఆర్ ను కలిసి రైతులు వివరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, బీఆర్ ఎస్ పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి, యువజన విభాగం అధ్యక్షుడు ముక్కర్ల సతీశ్‌యాదవ్, నాయకులు కోన్యాల నర్సింహారెడ్డి, గుండ్లపల్లి వెంకటేశ్ గౌడ్, దేవపూజ ఆశోక్, కారాజీ రాజేశ్ యాదవ్ పాల్గొన్నారు.



